# రైతుల అభివృద్ధే సీఎం లక్ష్యం

## పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి

- పీఏసీఎస్ గోదాం, కార్యాలయం ప్రారంభం



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

**గీసుకొండ :** సీఎం కేసీఆర్ రైతుల పాలిట రక్షణ కవచంలా నిలిచారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. కేసీఆర్ దూరదృష్టి వల్లే సాగునీటి కష్టాలు తొలగిపోయి ఎస్సారెస్పీ కాల్వలు సముద్రంలా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. మొగిలిచర్లలో రూ.52 లక్షల వ్యయంతో నిర్మించిన పీఏసీఎస్ గోదాం, సొసైటీ కార్యాలయాన్ని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు జరిగినప్పటి నుంచి రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. రైతుబంధు, రైతు బీమా లాంటి అనేక పథకాలు అమలు చేయడంతోపాటు పంట ఉత్పత్తులకు మద్దతు ధర, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ లాంటి అనేక కార్యక్రమాలు చేపటారని చెప్పారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ డీసీసీబీకి గతంలో రూ.850 కోట్ల టర్నోవర్ ఉండగా ప్రస్తుతం రూ.1750 కోట్లకు పెరిగిందన్నారు. ఈ ఏడాది రూ.12 కోట్ల ఆదాయం సమకూరిందని వివరించారు. జిల్లాలోని 45 సొసైటీలకు రూ.45 కోట్లతో గోదాంలు నిర్మించినట్టు తెలిపారు. జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి మాట్లాడుతూ సొసైటీకి పెట్రోల్ పంపు, గ్యాస్ గోదాం, డీసీసీబీ బ్రాంచి ఆఫీసు మంజూరు చేస్తామని చెప్పారు. చైర్మన్ దొంగల రమేశ్ మొగిలిచర్ల సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడంటూ ఆయన్ను ఎమ్మెల్యే, డీసీసీబీ చైర్మన్ అభినందించి సన్మానించారు. గొల్లకుర్మలు ఎమ్మెల్యేకు మేకపోతు, గొంగడి బహూకరించారు. తొలుత రెడ్డిపాలెం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన రాణి రుద్రమ విగ్రహాన్ని, హైమాస్ట్ లైట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాల్లో మార్క్‌ఫెడ్ డీఎం మహేశ్, కార్పొరేటర్ మనోహర్, వైస్ చైర్మన్ కందుల శ్రీనివాస్‌రెడ్డి, గజ్జి రాజు, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.



రమేశ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



వర్ధన్నపేట : కొత్తపల్లిలో..



ఖానాపురం : ప్రచారం చేస్తున్న నాయకులు

**ఖానాపురం :** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని కొత్తూరులో ఆదివారం నిర్వహించిన 'గడపగడపకు కాంగ్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ పాలనతో ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో మేనిఫెస్టోలో ప్రకటించిన గ్యారంటీలను అమలు చేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నాయకులు ఎలగందుల రాజు, రవీందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

**వర్ధన్నపేట :** మండలంలోని కొత్తపల్లి, ల్యాబర్తి, బొక్కలగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలతో నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న మాట్లాడారు. బీఆరఎస్ పాలనలో ప్రజలందరూ ఇబ్బందుల పాలయ్యారని తెలిపారు.



చెన్నారావుపేటలో..

**చెన్నారావుపేట :** మండలంలోని ఎల్లాయగూడెంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడారు. అభివృద్ధిపై ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు చినుకల కనకమల్లు, ఎంపీటీసీ రమాబాయి, నాయకులు మైబు సింగ్, సిద్దన రమేశ్, బిల్ల ఇంద్రసేనారెడ్డి, భూక్య భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### అంబేడ్కర్ పొలిటికల్ జేఏసీ కమిటీ ఎన్నిక



**వర్ధన్నపేట :** పట్టణంలో బీఆర్.అంబేడ్కర్ పొలిటికల్ జేఏసీ కమిటీని రిటైర్డ్ ఎంఈఓ హన్మకొండ సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుమ్మల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా తుమ్మల రవీందర్ ఎన్నికయ్యారు. సభ్యులను కూడా ఎన్నుకున్నారు. కమిటీ చేత రిటైర్డ్ ఎంఈఓ సుధాకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాకయ్య, రవీందర్ మాట్లాడారు. అంబేడ్కర్ ఆశయాలతో ముందుకు సాగుతూ దళిత జాతి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు, బడుగుల అభ్యున్నతే లక్ష్యంగా అంబేడ్కర్ భావజాలంతో పని చేస్తామని చెప్పారు.

### సైడుకాల్వలో పడి వ్యక్తికి గాయాలు

**ఖానాపురం :** మండలంలోని బుధరావుపేటలోని సైడుకాల్వలో పడి ఓ వ్యక్తి గాయాలపాలయ్యాడు. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది. బుధరావుపేటలో ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళ్లి గ్రామ శివారులోని సైడ్‌కాల్వలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అతడిని బయటకు తీశారు. గ్రామానికి చెందిన ఓ మహిళ సైతం హైస్కూల్ సమీపంలోని సైడ్‌కాల్వలో పడిపోవడంతో కాళ్లు విరిగి తీవ్ర ఇబ్బందుల పాలైంది. సైడ్ కాల్వపై కప్పు లేకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. అధికారులు స్పందించి సైడ్‌కాల్వపై కప్పులు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### బాల్యమిత్రుడికి చేయూత



**వర్ధన్నపేట :** పట్టణానికి చెందిన కొండేటి స్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇబ్బంది పడుతుండగా అతడికి అతడితో కలిసి 1986–87లో టెన్త్ చదువుకున్న మిత్రులు ఆదివారం రూ.51 వేల సాయం అందించారు. తొలుత స్వామిని అతడి మిత్రులు పరామర్శించారు. మొత్తం 21 మంది స్నేహితులు కలిసి రూ.51 వేలు అందించారు. కార్యక్రమంలో అతడి మిత్రులు అన్నమనేని హేమచందర్ రావు, ఈగ దామోదర్, సమ్మెట శ్రీనివాస్‌గౌడ్, దీకొండ యుగేందర్, వడ్లకొండ ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### 'ప్రజల్లో చిచ్చు పెట్టకండి'



**దుగ్గొండి :** పేదలకు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాలను ఇతరులకు కేటాయించడానికి యత్నిస్తూ ప్రజల్లో చిచ్చు పెట్టొద్దని సీపీఐ(ఎంఎల్) జిల్లా నాయకుడు భూమ అశోక్ హితవు పలికారు. మండలంలోని తిమ్మంపేటలో ఆదివారం ఆయన మాట్లాడారు. గ్రామంలో 2006లో పేదల పక్షాన చేసిన పోరాటాల ఫలితంగా నాటి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చిందన్నారు. ఇటీవల గ్రామ ప్రజాప్రతినిధులు అధికారాన్ని అడ్డు పెట్టుకుని నాటి స్థలాల్లో గుడిసెలు తొలగించగా రెవెన్యూ అధికారులపై హైకోర్టులో కేసు వేయగా విచారణ సాగుతోందని చెప్పారు. అయినప్పటికీ గ్రామంలోని కొందరిని ప్రజాప్రతినిధులు సదరు స్థలాల్లో ఇండ్లు కట్టుకునేలా ప్రోత్సహిస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. సదరు మోసగాళ్ల మాటలు నమ్మొద్దని, గొడవలకు దిగొద్దని ప్రజలను కోరారు. సమావేశంలో నాయకులు కూనూరు సతీశ్, నల్లగొండ రాజ్‌కుమార్, ఎలకంటి కుమారస్వామి, పిల్లల చిరంజీవి, రాజేశ్వరి, సులోచన, మేక స్వరూప, శంకర్, పోషక్క, సరోజన పాల్గొన్నారు.

### సొంతింటి కల నెరవేర్చేందుకే 'గృహలక్ష్మి'

**దామెర:** పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టిందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పోలం కృపాకర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గృహలక్ష్మి పథకంతో నిరుపేదల సొంతింటి కళ నెరవేరుతుందన్నారు. ప్రతిగడపకూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరుతున్న తరుణంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళితబంధు మండల చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యుడు దామెరుప్పుల శంకర్, గ్రామపార్టీ అధ్యక్షుడు బత్తిని చిన్నరాజు, ప్రధానకార్యదర్శి వేల్పుల ప్రసాద్, వార్డు సభ్యులు మేరుగు సంపత్, వంగ రవి, దామెర సుమన్, సంజీవ, యూత్ నాయకులు మేరుగు సంతోష్, చల్లా బాలరాజు, కార్యదర్శి నరేష్, కారోబార్ బొబ్బిలి పాల్గొన్నారు.

# క్రీడల్లో యువతకు ప్రోత్సాహం



సంగెం: కిట్లు అందజేస్తున్న ఎంపీటీసీ, తదితరులు



పర్వతగిరిలో..

**సంగెం :** క్రీడల్లో యువతను ప్రోత్సహించేలా బీఆర్ఎస్ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని ఎంపీటీసీ రంగరాజు నర్సింహస్వామి తెలిపారు. మండలంలోని తీగరాజుపల్లిలో యువతకు ఆయన కేసీఆర్ క్రీడా కిట్లను ఆదివారం పంపిణీ చేసి మాట్లాడారు. కిట్లను వినియోగించుకుని యువత క్రీడల్లో రాణించాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోలగుడి రఘు, నాయకులు కర్జుగుత్త గోపాల్, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**పర్వతగిరి :** మండల కేంద్రంలోని అల్లూరి, ముదిరాజ్, పద్మశాలి, అభ్యుదయ, గౌడ సంఘ, ప్రతాప్, వేణుగోపాల్‌స్వామి, గుడిపంపు, అంబేడ్కర్ యువజన సంఘాలకు సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. యువత క్రీడల్లో రాణించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురంలో..

**ఖానాపురం :** మండలంలోని కొత్తూరులో మహిళలకు సర్పంచ్ భూస రమ క్రీడా సామగ్రి అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సామెల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బోరింగ్ మెకానిక్ ఔదార్యం



**ఖానాపురం :** పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ పరిధిలో పని చేస్తున్న బోరింగ్ మెకానిక్ ముడుసు రమేశ్ ఔదార్యం చాటుకున్నాడు. తనకు రోడ్డు మీద దొరికిన రూ.20 వేలను బాధితురాలికి అప్పగించి అందరినీ సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాడు. వివరాలిలా.. బోరింగ్ మెకానిక్ రమేశ్ పని మీద ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్తుండగా ఆ దారిలో రోడ్డుపై రూ.20 వేలు దొరికాయి. డబ్బులపై స్లిప్ చూసి వాటి ఆధారంగా ఆరా తీశాడు. డబ్బులు ఎవరు పోగొట్టుకున్నారో తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు, రమేశ్ కలిసి మినీ బ్యాంక్ వద్ద డబ్బులు తీసుకున్న వారి వివరాలు సేకరించి మండల కేంద్రానికి చెందిన మేడిద హేమలత తీసుకున్నట్లు గుర్తించారు. అనంతరం మహిళ ఇంటికి రమేశ్ వెళ్లి వివరాలు చెప్పి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి పోలీసుల సమక్షంలోనే రూ.20 వేల నగదును అందజేశారు. రమేశ్‌ను పోలీసులు, గ్రామస్తులు అభినందించారు.

## 'కరుణశ్రీ' వ్యవస్థాపక అధ్యక్షుడికి సత్కారం

**పర్వతగిరి :** కరుణశ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్)ను తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం శాలువాతో సత్కరించి స్వయంగా ప్రచురించిన «బతుకమ్మ పాటలు–చరిత్ర–సంస్కృతి» పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో రాష్ట్రంలోని కళాకారులకు రాజశేఖర్ (కరుణాకర్) అండగా ఉంటూ ఏటా అనేక సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. కళాకారుల అభివృద్ధికి సహకారం అందిస్తానని చెప్పారు.

## నేటి కేటీఆర్ సభను విజయవంతం చేయాలి



**రాయపర్తి :** నేడు (ఈనెల 9న) తొర్రూరులో నిర్వహించనున్న రాష్ట్ర మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని సర్పంచ్ నలమాస సారయ్య కోరారు. కార్యకర్తలతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ సభకు గ్రామం నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని కోరారు. తొలుత లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ పయ్యాల కొమురుమల్లు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోతుల కొమురుమల్లు, యూత్ మండల ఉపాధ్యక్షుడు గూబ అశోక్, నాయకులు రాంబాబు, శ్రీనివాస్, దేవరాజ్, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి గెలుపే ధ్యేయం



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాణాప్రతాప్, తదితరులు

**నర్సంపేట :** రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా శక్తివంచన లేకుండా పని చేస్తామని నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్లు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, శానబోయిన రాజ్‌కుమార్, చెన్నారావుపేట మండల యూత్ ఇన్‌చార్జ్ కంది కృష్ణచైతన్య తెలిపారు. వారు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రాణాప్రతాప్‌రెడ్డి, రాజ్‌కుమార్, కృష్ణచైతన్య మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఈ క్రమంలోనే ఈసారి ఎమ్మెల్యేగా సుదర్శన్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచేలా యువతను చైతన్యవంతం చేసి ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతామని చెప్పారు. పార్టీలో యువత ప్రాధాన్యతను పెంచుతామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాగిశెట్టి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం

- ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజారాం

**నల్లబెల్లి :** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందని స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణ పనులకు ఆదివారం ఆయన భూమి పూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పాటుపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి మిట్టగడపల సాంబయ్య, గౌరవ అధ్యక్షుడు బండారి భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, సీపీఎం మండల నాయకుడు బొడిగ సమ్మయ్య, నాయకులు పాండవుల రాంబాబు, సన్నెసాహెబ్, దాసరి నాగేశ్వర్ రావు, ప్రకాశం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలి

- కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ



జెడ్పీ ఫ్లోర్‌లీడర్ స్వప్నను సత్కరిస్తున్న సభ్యులు

**నర్సంపేట :** రెడ్డి మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి ఆకాంక్షించారు. పట్టణంలో రెడ్డి మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రెడ్డి మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆమెతోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజని కిషన్, కౌన్సిలర్లు గందె రజిత చంద్రమౌళి, రాయిడి కీర్తి దుష్యంత్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లోర్‌లీడర్ స్వప్న మాట్లాడారు. రెడ్డి మహిళలు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లో ఎదగాలని సూచించారు. తద్వారా ఆర్థికంగా, సామాజికంగా బలపడాలని చెప్పారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని తెలిపారు. అనంతరం రెడ్డి మహిళా పరపతి సంఘం కార్యవర్గం ఫ్లోర్‌లీడర్ స్వప్నను శాలువాతో సత్కరించింది. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నల్ల మనోహర్‌రెడ్డి, గోపు జయపాల్‌రెడ్డి, ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, మోతె తిరుపతిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మహిళా పరపతి సంఘం అధ్యక్షురాలు ఎర్ర ఊర్మిళ, ప్రధాన కార్యదర్శి గోలి సువర్ణ, కోశాధికారి మోతె అరుణ, గౌరవ సలహాదార్లు నల్ల భారతి, నల్ల విజయ, కాసర్ల జయప్రద, కార్యవర్గ సభ్యులు కంది విజయ, మోతె నీరజ, వర్థం వనజ, బుర్ర నర్మద, గోపు అరుణ, బైరెడ్డి హైమావతి, అడ్డూరి సరోజన, బీరం జ్యోతి, భాస్కర్‌రెడ్డి, సభ్యులు మల్లాడి వాసవి, దాసరి జ్యోతి, తేజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



గీసుకొండ : బతుకమ్మ చీరలతో కార్పొరేటర్ మనీశా, తదితరులు



ఖానాపురం : చీరలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ స్వప్న, తదితరులు

**గీసుకొండ :** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16వ డివిజన్‌లోని ధర్మారం, కీర్తినగర్, గరీబ్‌నగర్‌ల్లోని మహిళలకు స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీశా శివకుమార్ ఆదివారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోలి రాజయ్య, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోగుల సంజీవ, మండల మహిళా అధ్యక్షురాలు కొండ రాధ, నాయకులు గాదె బాబు, నాసం మల్లేశం, సంకతాల రాజు, పిట్టల రాజు, బొల్లం రాజయ్య, చెక్క రమేశ్ పాల్గొన్నారు.

**ఖానాపురం :** మండలంలోని ధర్మరావుపేటలో మహిళలకు జెడ్పీటీసీ బత్తిని స్వప్న బతుకమ్మ చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ వెన్ను శృతి పూర్ణచందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కూలీలకు టిఫిన్ బాక్సుల పంపిణీ



కూలీలకు టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లు అందజేస్తున్న సర్పంచ్

**రాయపర్తి :** మండలంలోని గట్టికల్‌లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లను సర్పంచ్ చిన్నాల వనజ లక్ష్మినారాయణ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్నాల శ్రీనివాస్ ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ వనజ లక్ష్మినారాయణ మాట్లాడారు. మంత్రి దయాకర్‌రావు కూలీల కోసం ప్రత్యేక చొరవ తీసుకుని ట్రస్ట్ ఆధ్వర్యంలో టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లు పంపించారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చెవ్వు కాశీనాథం, యాకసాయిలు, దాసరి శ్రీను, ప్రవీణ్, రాజు, రామకృష్ణ, కరుణాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీకి మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**రాయపర్తి :** ఎంపీపీ జినుగు అనిమిరెడ్డిని అతడి తండ్రి బుచ్చిరెడ్డి ఇటీవల మృతి చెందిన క్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం పరామర్శించారు. తొలుత బుచ్చిరెడ్డి చిత్రపటానికి మంత్రి నివాళులర్పించారు. అనంతరం రిపోర్టర్ ముద్రబోయిన శ్రీకాంత్, ప్రశాంత్‌లను వారి తండ్రి రమేశ్ మృతి చెందిన క్రమంలో పరామర్శించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, అభివృద్ధి కమిటీ చైర్మన్ సుధీర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, సీనియర్ నాయకురాలు కాంచనపల్లి వనజారాణి, రమేశ్‌రెడ్డి, సర్పంచ్ అనంతప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 'బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం'

**శాయంపేట :** రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ కో కన్వీనర్ నరహరిశెట్టి రామకృష్ణ, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి అన్నారు. తెలంగాణలో పసుపు బోర్డు, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించినందుకు మండల కేంద్రంలోని ఆదివారం స్థానిక చౌరస్తాలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కల సాకారం కనుందన్నారు. రైతులకు పసుపు బోర్డు, విద్యార్థులకు గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి ఉప్పు రాజు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు చిట్టిరెడ్డి మల్లారెడ్డి, దళిత మోర్చ అధ్యక్షుడు మంద సురేష్, మండల కోశాధికారి కుక్కల మహేష్, నాయకులు బాసాని విద్యాసాగర్, కదారి చంద్రమౌళి, బాసాని నవీన్, మునుకుంట్ల చంద్రమౌళి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీలో చేరిక**

**ఆత్మకూరు:** మండలంలోని నాగయ్యపల్లెకు చెందిన పలువురు ఆదివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ప్రధానకార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, ఆర్‌టీఐ కన్వీనర్ ఎదులాపురం శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



**రాయపర్తి :** మండలంలోని శివరామపురానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు నాగపురి భిక్షపతి వివరాలు వెల్లడించారు. అధ్యక్షుడిగా రావు రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా చెడుపాక చక్రపాణి, ప్రధాన కార్యదర్శిగా నాగపురి యాకయ్య, కోశాధికారిగా భూక్య శంకర్, కార్యవర్గ సభ్యులుగా మేకల సురేశ్, కుక్కల మహేందర్, గూబ కృష్ణ, వెంకట్‌రెడ్డి, నాగపురి శ్రీనివాస్ ఎన్నికైనట్టు తెలిపారు.